# కళాతృష్ణ

౧

ఆ ఉదయరేఖల్లో చిరవాంఛితాలు రూపతనొందుతున్నవనే ఆనందం; చిటాలుకొమ్మలపల్లవాల్ని, నవ్వించిన, గిలిగింతల పొటకిరింపులూ ప్రస్ఫుటమౌతున్నాయి. గుఱ్ఱంఎక్కినట్టేఉంది. పుట్టినయిన్నాళ్ళకి పురుషుడు యజ్ఞంచేశాడు! అది సుముహూర్తం. దిగ్విజయానికి, పేరంటాంఁడ్ర లాజల చల్లికలో వోయేవీరుని హృదమై, పాలపొంగై పోయింది.

ఎదురుగా ఉన్నవస్తువే, ఆ సర్దుడునే తొందరలో తిరస్కరిణీ విద్యాప్రభావాన్ని పొందుతూవచ్చింది. బలార్డుపియర్ లో పైప్రాయి, ఓడడెక్ రెయిలింగ్సును ఆని, నిలుచున్నాను. అంతదాకా ఉన్న ఉత్సాహ,బారామీటరు, తగ్గుదల సూచిస్తోంది ; హృదయతంత్రులమీటి భరతగాలి అవ్యక్తమూర్ఛనల పలికిస్తోంది.

లలితకళలన్నా, దేశాటనమన్నా మంచినీటి కెదురేగేచేపఅవటం మామూలు, నామనస్సు. చికాగో లలితకళాప్రదర్శనం. బలిచక్రవర్తి, ధర్మజకృష్ణులకు ఆశ్చర్యంగా పసిడి 'పుల్లిస్తరాకులు' పెంటకుప్పలపాలుజేసిన, ఆమహదైశ్వర్యభూభాగం, సరిగ్గా మనక్రిందేఉంది! పాతాళమైనా, భూప్రదక్షిణానికి కడలి రాజబాట 'అర్టిస్టు' అనిపించుకుంటూన్న నాకు యిదిగాకపోతే మరొకప్పుడు లభ్యమౌతుందా ముహూర్తం ?!

'క్రిష్ణ' తనదండలన్ని తీసేసి చేతిపై ఒత్తుగా వ్రేలాడేట్టు పడేసికొని, స్నేహబృందానికి నమస్కరిస్తూ నిలబడింది. ఓడ, కూతచే చెవులు గింగురువోవటం; పూలమాలల్లోని ఒకటిరెండు ఎఱ్ఱజీపుల చురుకుకొట్లూ, ఉనికీ తెలుసుకోటం ఒకేసారి జరిగిపోయింది. నాలేడీప్రఘం డుని అప్పటికికాని అనుకరించడానికి వీల్లేకపోయింది; నాభక్తప్రహ్లాదవేషం- దండలఒత్తిడి- తొలగించుకొని.

మానవజీవితంలోని ఉచ్చా, నీచతా, ప్రత్యక్షంగా, అనిముసంలోనే మహానందంగా ఆకాశం అంటేట్టు పేహాలోకానికీ, అంతలో త్రిశంకుల్లాగ అధోలోకానికీ తీసికెడుతున్నాయి అట్లాంటిక్ కెరటాలు.

జిఱ్ఱున చీదలేదుసుమండీ! ఏమనుకున్నారో?! బయలుదేరేముందు అభిషేకపూర్వకంగా అంబికేయుకొలిచే వచాంగా!— నేనుమాత్రం, నామాటకంటె పైవిషయం చెప్పటం ఎల్లాగుమరీ!

బలిచక్రవర్తీ, పాతాళం, మాటలు ఎల్లాగున్నా, మా నరశింహమూర్తిగారి పశ్చిమార్ధగోళవర్ణన, ఎప్పుడు, ఎప్పుడు అనిపించేస్తూ వచ్చింది.

వందస్థుల మేడలూ, పైభాగాలు దాటలేకపోయే విమానాలు: భూమిలోపలి నుండిపొయ్యే విచిత్ర అయోమార్గాలు, ముఖంకనపడే అరహదారులూ, మాకు సినీమాచిత్రాలై నీటితుంపురుల తెరపై ఒదిగిపోతూన్నాయి.

౨

ఆంధ్రస్త్రీ మాకృష్ణ ఉడుపుల వే
త్యానికీ, సూటు బూటు హేట్ ల
ఉన్న నాపాశ్చాత్యానుకరణంలో
లకీ, అమెరికన్ హార్బరులో ప్రత్యు
నానికైవచ్చిన- మాకోసం!- కవి
సభ్యులు మొదలైనవాళ్ళలో కొం
ముఖాలైనా, జంతు ప్రదర్శనశాలలో
కేతెంచినట్టుగా చటులచూపులతో మ
టం, నాకళ్ళని మోసగించలేక
య్యాయి.

అస లాఓడలో దిగిన ఆలెఖ్ఖలేవ
జనాన్ని ఆహ్వానించడానికి ఏబందుగు
స్నేహితులోకూడా వచ్చి ఉంటా
నాకుమాత్రం వాళ్ళంతా మాకో
వచ్చినట్లు!! పాతాళం పసికట్టాను, ప
కొన్నాను. ఒఖ్ఖ కొలంబస్ ఏనాఏమి

అనుకున్నది తలుపుగాక, అనుకో
వివృతద్వారమై ఊరుకుంది! మెత్త
రత్నకంబళాల పఱపుగల ఆవిశాలభ
హాలులోంచి, మెట్లవరుసకు చేరాం. ప
నురుగులాంటి దుస్తులలోనున్న చల
రాత్రివిగ్రహం కదలింది; మాకు దారి చ
పుతూ.

ఆ, లివరీ, పైనున్న ఒకచక్క
హాలులో దిగవిడిచాడు. నాచేతికే
టక్ మనటం, క్రిష్ణా పేను వేరయిపో
రెప్పపాటు. 'హల్లో' అన నాకే
లివరీ మళ్ళారావటం
వద్దకేగి ఏదో
తోనున్న కి
లోవచ్చి
మాము

రచయిత :

అత్తిలి సూర్యనార

## ఆరోగ్యసుధ

సమస్త సెగ సవాయి వ్యాధులకు 20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది.

సెగవ్యాధులు జీర్ణించుట, సవాయి వ్యాధులు జీర్ణించుట, చర్మదోషములు, మూత్రనాళమునందలిమంట, మూత్రము సన్నముగవచ్చుట, కీళ్ళనొప్పులు, ఉడుకువ్యాధులు, శుక్లనష్టము మొదలగువానికి దివ్యామృతము.

సుమారు 1 నెలకు 1 తులం రు 4.

## స్త్రీసుధ

స్త్రీల సమస్తవ్యాధులకు 20 సంవత్సరములనుండి మా అనుభవములోనున్నది.

మైల సరిగ కాకుండుట

బుతుశూల

తెలుపుబట్ట

మైల అధికముగ అగుట

మొదలగు వానికి

1 నెలకు 1 తులం రు 3.

N.B:—ఇంకను 250 రకముల ఔషధములును, మరికొన్ని అనుభూత మందులును, మాచే రచింపబడిన ప్రసిద్ధ ఆయుర్వేదగ్రంథములును

ం స్త్రీ

ండ్ర.

గ్రాం

ఫు


స్యాన్ని కళ్ళముందు రుచిచూశాను.

లిఫ్టులో మాలివరీ పైకితీసుకపొయ్యాడు. కళ్ళునలుపుకొని మళ్ళా బాగా తెఱచిచూశాను. ఇంద్రలోకం! నందనవనం!! పూలమొక్కల మధ్యగల సున్నని దారుల కిరుపక్కలా పచ్చల, ఇంద్రనీలాల, వెలుగు, లతలపైబడి వింతసొబగు లీనుతోంది.

గులాబివాసనల వెదజల్లే తుంపురుల నిర్మల జలయంత్రాలు ప్రతిబాటకీ ఉన్నయి. క్రిష్ణ ఆచెట్లనీడల్లో 'ఊర్వశి'! ఏదో అనబోయాను. మా 'పేజ్' కుఱ్ఱ. "కృగార్, పాపం యీ తొంభైఅరవ అంతస్తునుంచే పడిపోత" అన్నాడు. నాకేదో యీకథ పరిచితమైనదిగానే ఉంది. ఔను కలమాత్రంకాదు.

"ఇన్ని భోగాలు అనుభవించాక, ఆరోగ్యం చెడ్డఅవస్థలో చచ్చేకంటె, యీ ఆనందంలో యీశరీరం విడుస్తేనే మంచిది" అనుకొని శరీరత్యాగంచేసిన అకోటీశ్వరుని కథ నామనసులో మెరిసింది.

చీకటిపడ్డా సూర్యకాంతివలెనే ఉంది మాగది- గదిఏమిటి, పెద్దహాలు. క్రిష్ణ కీయబడ్డ గదుల చూడాలనుకొనే కోర్కె నాలోనే ఉండిపోయింది.

మర్నాడు:

మధ్యాహ్నం ఒంటిగంట దాటాక కాని ప్రదర్శనశాలకు రానంటుంది క్రిష్ణ; నాకేమో అవి, యివీ చూడాలనే తొందర! పైగా నాబొమ్మకి ప్రయిజురాకుంటుందా? లోపలలోపలగా క్రిష్ణవిజయానికే, మాటలు పలుకుతున్నాయి.

సరే చేరామండీ పెద్ద ఊరులాంటి మేడ. మే మొక్కళ్ళమేనా? బర్మావాళ్ళు, చైనావాళ్ళు, టర్కీ, యీజిప్టియన్లు, మాసన్నిహితులకిందే లెఖ్ఖ!!

ప్రాక్పశ్చిమకళాన్వేషుల వేసాలంతా యూరప్ ఖండవాసుల ననుకరించుట ఎరువులా కన్పించలేదు. పావుగంటలో ఆఖరికి నిలచిపోయిన బొమ్మలన్నీ యిచ్చివేయాలి. అయితే కొన్ని నెలల క్రితమే చేరి ఉంటాయి అన్నీ.

అద్దాలలో మెఱిసే వెలుగుల కళ్ళతో కొంచెంబట్టతల పెద్దమనిషి, యేభైయ్యేపడిలో వుంటాడు- వచ్చే అందరికీ కరస్పర్శలతో నవ్వుమొగంతో ఆహ్వానంచేస్తున్నాడు.

క్రిష్ణ, తనవెనకాలే ఉన్న కుఱ్ఱాడికి సైగచేసింది. ఓసామాన్య పొడవు వెడల్పులుగలపటం అందిచ్చాడు. చిన్న తెర అడ్డుగా ఉండటం నాకళ్లు పొడుచుకున్నా విషయం తెలిసిందికాదు.

ఎంతకైనా స్త్రీ అగాధహృదయ. లేకపోతే, యీబొమ్మసంగతే నాకుతెలియదాయిరి! చేతిగడియారం చూసికొని, బొమ్మపైనున్నకళ్లు రెండునిముసాలవరకూ అల్లాగే ఉంచి, తలపంకించాడు ఆ అమెరికన్.

నేనూ చిఱునవ్వులలో వెనుదిరిగిపోతున్నాను. నాబొమ్మ యిప్పుడా, ఎప్పుడో పంపేశాను. అంది ఉండకపోతుందా? ఛీ ఏమిటీసందేహం!

## 3

టక్‌టక్-టప్‌టప్ రొదలలో ఒక్కొకటే, కళ్లుచెదరే చిత్రాల్ని- నగశిఖరాల్ని, ప్రకృతి స్వంతంగా చేసికొన్న దృశ్యాల్ని, మహామేధావుల్ని, ఒకొటి ఒకేచోట చూసిపోతున్నారు. ప్రదర్శనశాలలో.

ఉండండి! ఆమైలున్నరతల, ఫక్తుసుద్దముద్ద, రెండుపెద్దపటాలమధ్య. ఆగ్నే

యంలో అట్టు చూస్తోందేం?

ఒకరు, యిద్దరు, ముగ్గురు, అబ్బా యింతమందీ తోసుకుంటూ భుజాలపైనించి అదేచూట్టమా!!

"ఏయ్-దారి, డాక్టర్ లిటిల్‌గోల్ఫ్" అనే అదమాయింపుకు రెండుపాయలనది అయిపోయింది ఆజనసమూహం.

పాపం, ఆ పెద్దతలలో ఏమధురభావాలూగుతున్నవో యీగొడవ అతనికి పట్టి ఉంటుందా? అతని భుజాలు మిషన్‌లో పెట్టిన పుస్తకాలు. అయిదు, పది, యిరవై, సరి, ముప్పావుగంటకిగాని గోల్ఫ్‌కళ్లు అమూలచిత్రాన్నించి యివతల పడలేదు. పెద్ద ఎగబీల్పుతో అతడు పదిబారలో ఉన్న కుపన్‌లో దించుకుపోయ్యాడు.

చూశాం, చూశాం, క్రిష్ణా నేను ఎవ్వేవో పట్టణవింతల్ని; సినీమాతారలై యింట, వెలిగాం.

మూడవనాటి ఆమహాసభలో ముఖమల్ సోఫాలలో నదరైన ప్రదేశం అంతా చూసికొనేవాళ్లే. పాపం, ప్రతివారికి నిర్దిష్టస్థానాలున్నాయి.

గోల్ఫ్ అధ్యక్షుడు. ఆతని కిరుపక్కలా యింకొనలువురు సమానస్థాయీలో ఉన్నారు. దమయంతీ స్వయంవరమా!!

ఆరోజు, నావేసానికి మురిసిపోయే ఉంటుంది క్రిష్ణ. క్రిష్ణ అన్నమాటేమిటీ! నేనే యిద్దైపోతే!

'నా నల్వురు క్రామేడ్స్‌కీ నాకూ యింతగా హృదయాలికిపట్టినచిత్రం నేటికి లభించింది. నేను చెప్పేదికన్న మీరంతా చూస్తేనే- అయినా చూసేటూరు- మరోమారు, మంచిది' డాక్టర్ గోల్ఫ్ అన్నమాటలు-

పక్కకు తిరిగాడు అధ్యక్షుడు. జాన్- అం-పరీక్షాధికారే అనుకున్నానేం యింతే! ఓసాధారణసైజులోని పటాన్ని తెచ్చి, అధ్యక్షునిసరసగల చిన్న టేబిలు పైన చక్కటి లేసుగుడ్డపై, నిగనిగలాడే పాలజాతి స్తంభానికి ఆనించాడు.

అందరి నేత్రాలు అరవిందాలై కపయి చిత్రాన్ని. నా నేత్రాలు మాత్రం పురుషులలో ఒకణ్ణిగా!- ఆచిత్రంమీ ఏమాత్రం మరకలేనా వుంటే మెల్లి-తుడుస్తూ వచ్చాయి.

ఆచిత్రం నిజంగా!

ఓకళామూర్తి చింకిచాపపై కూర

REGD. TRADE MARK.
MESSRS LAKSHMI & CO.

"ఆంధ్రభూమి" అన్నిపరిశ్రమలకు ఆలయం కావాలి !!!......

మీరు మీస్వశక్తిని గుర్తింపకున్నారు !!...

మీ అఖండఖ్యాతి అడుగంటలేదు సుమండీ !!

• ఆధారంలేని ఆలాపాలకు ఎంతమాత్రం లొంగిపోవద్దు !...... ..........

ఇదిగో! —మీరు గర్వించవలసిన...

ప్రథమ ఆంధ్రకుష్ఠు చికిత్సాలయం

25 సంవత్సరముల అనుభవంతో తయారుచేయుచున్న "లెప్రర్ క్యూర్" ఔషధం!!

కుష్ఠు, మేహ, బొల్లి, సుఖవ్యాధులను తొలగించి ఎందరకో పూర్ణారోగ్యము ప్రసాదించు—

ఎట్టి చర్మరోగాలవలన పీడితులైననూ మాతో సలహాచేయండి :.

బ్రాంచీలు : (1) గాంధినగరం, బెజవాడ,
(2) 22, బ్రాడ్వే, మద్రాసు.
తపాలపెట్టె నెం 137.

లక్ష్మీ అండ్ కో, (రిజిస్టర్డు)
వాల్తేరు, ఆర్. యస్. పోస్టు

...్నడు. ఆముక్కు విశాలఫాలం కొం
ం స్త్రీత్వాన్ని తెలిపే వింత తేజం,
ంభీరం. ప్రేమహృదయం విరిసివున్నా
. కట్టుతిన్న ముతుకధోవతీ యెగ
స్తాడు. ఏవోరంగులు చిన్న చిన్న
ంగాణీముక్కల్లో వున్నయి.

సగంగీచిన రవీంద్రునిబొమ్మ, ఔటు
న్లగల రాధిక, కొన్నిరంగుల మిశ్రం
ప్రకృతిసొబగు, అతని యిరుపార్శ్వ
పడివున్నాయి. సగంకాల్చిన సిగ
ట్ సన్నపొగతో కుమిలుతోంది ఎడ
వైపున. చేతిలోకుంచెనల్లాగే ఉంచు
ని ఎదుటగల కృష్ణ నారాధిస్తున్నాడు;
ాలితలోచనాలతో.

గుమ్మంలో చింపిరితలతో, ఆతని
హిణీ చింపిపాతను వేలాడుచున్నాడు
క్కనరాల పాపడు. వీరిరాక అడుగుల
నిచే, తపోవిఘ్నుడై అరమోడ్పు
ఁమకన్ను, వెనకచూచినట్లు ఆకళా
ర్తి శిరమొకింత వామపార్శ్వానికి
ంగింది నిస్పృహ దీనాలల్లో కుంచియ
ంద జాఱుతున్నట్లుంది.

ఇదీ 'కళామూర్తి' చిత్రం! —

## ౪

'మిస్ క్రిష్ణకు నాఅభివందనాలు' డాక్టర్ గోల్ఫు ప్రశంసకి దొరకొన్నాడు.

క్రిష్ణ ఆపలుకులు వినేలేదా? నిమీలితలోచనాల్లో అట్లాచూస్తోందేం?

'ఇండియా. మిస్ క్రిష్ణ, ఆంధ్ర' అంటూ అధ్యక్షుడు రెండడుగులు క్రిందికి దిగివచ్చాడు. ప్రథమశ్రేణిలోని ఆర్టిస్టుల కళ్ళు వెనక మొలిచాయి. ఒకటీరెండూ పంక్తులుగడచి మావీథికి జొరబడ్డాడు; ఆతని ఉత్సాహం!

షేక్‌హాండు, అభివందనాలు, మిస్ క్రిష్ణ కళ్ళల్లో దివ్యజ్యోతి ప్రసరిస్తోంది.

'ఫూలిష్' నేనే ముందుగా షేక్‌హాండు చేయాల్సింది. లోపల క్రిష్ణవిజయానికే ఊగిసలాడినా, నేనూ పోటీదారుణ్ణే—పైగా—మగ—వాణ్ణి!!

సహస్రాధికాలైన ఆ అభివందనాలల్లో నాదీ ఒకటూ!

... ... ...

'గుడ్‌మార్నింగ్ శ్యామ్! భద్రాచలం చేరేశాం. కాఫీ అయ్యాకా గోదావరీ స్నానం,' మాత్రివేణి వైతాళికం లోబరువు ఒళ్లువిఱుచుకొని బలవంతాన్న రెప్ప లప్పళించాను.

మాలాంచి గట్టుకుపట్టేస్తూన్నారూ? ఇంకొన్నేపు యిల్లాగే ఉణ్ణియ్యరాదూ నన్ను? ఏంపడిపోయింది!

మామరదలు త్రివేణికి. నేర్చిన—నేర్పిన—విద్య నాపై ప్రయోగించి కిచకిచలాడటం, ఏచికాకైనా తెచ్చుకొని బొమముడివేస్తే- తేను సుమండీ!- విఱగబడి నవ్వటం; నేను ప్రసన్నవదనం తాల్చటం మామూలు.

ఇవ్వేళమాత్రం! ఊఁహూఁ!

ఎన్నాళ్ళనుంచో బలినిధానాన్ని, చూడాలనుకుంటూన్న నాకోర్కె-మధ్యలో- యీలాగైనా తీఱకుండాపోనా!?

నాకళాతృష్ణకి మిగిలిందల్లా, పర్ణశాల-దండకాటవీ, నా?! సరే!

త్రివేణి పక్కనుంచే- క్రిష్ణమెలుగులు కలతాతాయాయేం?

శిల్పరేఖలలో విరజాజులు విరియవూ?

ఒళ్లువిఱుపు- ఆవులింతచేత శ్రీరామ చుట్టుకొనికళ్ళద్దుకుంటూ లేస్తానింకమరీ!

అయోడైజ్డ్

# సార్సామృతము (రిజిష్టర్డు)

శ్రేష్ఠమైన సుగంధాలతో తయారుచేయబడినది. సార్సామృతము చెడురక్తమును శుభ్రపరచి అభివృద్ధిచేయును.

ప్రమేహములు, రాచకురుపు, సవామేహములు, గనోరియా, ఉపదంశ, (కొరుకుడు) మేహపొడలు, వాతరక్తము, చర్మవ్యాధులను అద్భుతముగ నివారించుననీ అనేకమంది పెద్దలచే యోగ్యతాపత్రములు పొందినది. 8 ఔన్సుల సీసా రూ 1—8—0.

సార్సామృతం డిపో, బిసెంటురోడ్డు, బెజవాడ.